క్లుప్తంగా

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



సిరికొండ: సిరికొండ పీఏసీఎస్ పరిధిలో పెద్దవాల్గోట్, మైలారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ చెల్లెం గంగాధర్ శనివారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, డైరెక్టర్లు బంగ్ల సంతోష్‌రెడ్డి, జాగిరపు శ్రీలత, నాయకులు గాదారి నర్సారెడ్డి, నర్సింగ్, జె నర్సారెడ్డి, తలకట్ల రాంరెడ్డి, వీడీసీ చైర్మన్ సాగర్‌రెడ్డి, లియాఖత్ అలీ, శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో గిరిరాజ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



సుభాష్‌నగర్: రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తుందని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అన్నారు. నగరంలోని మార్కెట్‌యార్డులో శనివారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2,389, బి గ్రేడ్ రకానికి క్వింటాలుకు రూ.2,369 చెల్లించడంతో పాటు అదనంగా సన్నరకానికి రూ.500 బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు తాలు, మట్టి లేకుండా ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ అపర్ణ, డైరెక్టర్ మారుతి మల్లేష్, మాజీ కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మెప్మా కేంద్ర ఇన్‌చార్జిలు శకుంతల, అంబెం నవీన పాల్గొన్నారు.

వరి కోతల్లో జాగ్రత్తలు పాటించాలి



నిజామాబాద్ రూరల్: వరి కోతల్లో హార్వెస్టర్ యజమానులు జాగ్రత్తలు పాటించాలని తహసీల్దార్ అనురుద్, ఏవో జాదవ్ అన్నారు. రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండలంలోని హార్వెస్టర్ యజమానులకు, డ్రైవర్లకు రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. వరి కోతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు సమాచారం గురించి అవగాహన కల్పించారు. వరి చేను పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాత మాత్రమే కోయాలన్నారు. కోత మిషన్ ఉపయోగించే సమయంలో బ్లోయర్ ఆన్‌లో ఉండాలి, మిషన్ ఆర్‌పీఎం 19–20 ఉండాలన్నారు. గేరు స్లాట్ ఎ-2 నుంచి ఎ-1లో పెట్టి కోత కొనసాగించాలన్నారు.

నియామకం



డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన తలారి సాయన్న నేషనల్ హ్యూమన్ రైట్స్, సోషల్ జస్టిస్ కమిషన్ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు శనివారం జిల్లా అధ్యక్షురాలు తేలు సరిత, స్టేట్ వైస్ చైర్మన్ పట్టీపురం వీణారాణి, స్టేట్ జనరల్ సెక్రెటరీ బన్సోడె మధు ఆయనకు నియామకపత్రం అందజేశారు. సాయన్న మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు సర్వేందర్, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,35,600	వెండి(కిలో)	1,88,000
22 క్యారెట్స్	1,24,967		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	180	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	40	80
బీరకాయ	50	100	దోసకాయ	30	60
దొండకాయ	50	100	ఆలుగడ్డ	30	60
బీర్నీసుకాయ	60	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	80
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	50	100	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	40	80
పుదీనా	60	120	గోరుచిక్కుడు	50	100
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్



నగరంలో స్కూల్ బస్సు అడ్డుకుంటున్న జేఏసీ నాయకులు



నిజామాబాద్ బస్టాండ్ లో నిలిచిపోయిన బస్సులు



నగరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వామపక్ష పార్టీల నేతలు





డిచ్‌పల్లిలో దుకాణాలను బంద్ చేయిస్తున్న బీఆర్‌ఎస్, వామపక్ష సంఘాల నాయకులు.. మంచిప్పలో..





జిల్లా కేంద్రంలో బస్సులు లేకపోవడంతో ఆటోలలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు

బీసీ బంద్ విజయవంతం

సాక్షి నెట్‌వర్క్: బీసీల 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ సంఘాలు, అఖిలపక్షాల పార్టీలు ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ విజయవంతమైంది. నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో బంద్ ప్రశాంతం, సంపూర్ణంగా జరిగింది. వివిధ వ్యాపార వాణిజ్య దుకాణాలు, హోటళ్లు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని, మద్దతు తెలిపారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలను మూసివేయించారు. బీసీ సంఘాల నాయకులు ఉదయం నుంచే నిజామాబాద్ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. దీంతో బస్సులు డిపో నుంచి బయటకు రాలేవు. ప్రయాణికులు లేక బస్టాండ్ నిర్మానుష్యంగా మారింది. బస్సులు రాకపోవడంతో జిల్లాకేంద్రంలో ప్రయాణికులు ఆటోలు, ప్రయివేట్ వాహనాల్లో ప్రయాణాలు సాగించారు. పలు మండలాల్లో నాయకులు బైక్ ర్యాలీ, ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిందేనని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను సాధించుకునేందుకు సంఘటితంగా ముందుకెళ్లాలని పిలుపు నిచ్చారు. బంద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.



నగరంలోని మార్కెట్‌యార్డు బంద్‌లో పాల్గొన్న చైర్మన్ ముప్ప గంగారెడ్డి, వ్యాపారులు, కూలీలు



పవర్‌హౌజ్‌లో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు



నగరంలోని ధర్నాచౌక్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు





నగరంలోని ప్రయివేట్ పాఠశాలను బంద్ చేస్తున్న బీజేవీపీ నాయకులు.. సారంగాపూర్‌లో..



బోర్గాం(పి)లో నిరసన తెలుపుతున్న నాయకులు



ధర్పల్లిలో...



సిరికొండలో..



ఇందల్వాయిలో..



సిరికొండలో మూసి ఉన్న దుకాణాల

హంతకుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలి



నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద ప్రమోద్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న టీజీవీపీ నేతలు



ఎన్‌టీఆర్ చౌరస్తాలో రియాజ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నేతలు

ఖలీల్‌వాడి/సుభాష్‌నగర్/తెయూ(డిచ్‌పల్లి): నగరంలో కానిస్టేబుల్ ప్రమోద్‌ను హత్య చేసిన నిందితుడు రియాజ్‌ను ఎన్‌కౌంటర్ చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నగరంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో శనివారం ఏబీవీపీ ఆధ్వర్యంలో హంతకుడు షేక్ రియాజ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిందితుడిని వెంటనే పట్టుకొని తగుచర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. అలాగే వినాయక్‌నగర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి టీజీవీపీ నాయకులు నివాళ్లు అర్పించి, మౌనం పాటించారు. కానిస్టేబుల్‌ను హత్య చేసిన రియాజ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ హత్య ఘటనను వ్యతిరేకిస్తూ హిందూ వాహిని ఆధ్వర్యంలో నగరంలోని ధర్నా చౌక్‌లో నిరసన తెలియజేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఏబీవీపీ ఆధ్వర్యంలో క్యాంపస్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఎదుట నిందితుడు రియాజ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.



తెయూలో..



నగరంలో నిరసన తెలుపుతున్న హిందూవాహిని నాయకులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



జక్రాన్‌పల్లి: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ పవన్‌కుమార్ అన్నారు. జక్రాన్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో ఆయన ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లను ఎప్పటికప్పుడు హౌసింగ్ లాగిన్‌లో ఎంట్రీ చేయాలన్నారు. లబ్ధిదారులకు బిల్లులు త్వరగా వచ్చేలా చూడాలన్నారు. ఇళ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. మండలంలో లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లు ఎన్ని, ఇళ్ల నిర్మాణ పనులు ఏయే స్థాయిల్లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో సతీష్‌కుమార్, ఎంపీవో యూసుఫ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వన మహోత్సవం లక్ష్యాన్ని పూర్తి చేయాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో సాయాగౌడ్

సిరికొండ: జిల్లాలో వన మహోత్సవం లక్ష్యాన్ని పూర్తిచేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి(డీఆర్‌డీవో) సాయాగౌడ్ అన్నారు. వన మహోత్సవం లక్ష్యంలో జిల్లా వెనుకంజలో ఉందని, సిరికొండ మండలంలో ఇంకా 30 వేల మొక్కలు నాటాల్సి ఉందని తెలిపారు. సిరికొండ మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హమీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..వన మహోత్సవం లక్ష్యాన్ని ఈనెలలో ఖచ్చితంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. లేనిచో చర్యలు తప్పవన్నారు. ఉపాధిహామీ పనుల్లో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తే ఆడిట్‌లో అభ్యంతరాలు రావని తెలిపారు. ఈ ఏడాది ఆడిట్‌లో ఫైనాన్షియల్ డీవియేషన్స్ ఏమి నమోదు కాలేదని, చిన్న చిన్న అభ్యంతరాలు వచ్చాయని, అలాంటివి కూడా రాకుండా చూసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో ఉపాధిహామీ వాటా రూ. 39 వేలు ఇవ్వాల్సి ఉంటుందని, ఇళ్ల నిర్మాణం పూర్తయిన వారికి వాటిని చెల్లించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి, పీఆర్ డీఈ హైమద్ హుస్సేన్, ఎస్‌ఆర్పీ బాలు, ఏపీవో రాజశేఖర్, టీఏలు హరికృష్ణ, నర్సింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షమే!

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- క్యాంప్ ఆఫీస్‌లో 1500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులపై సంతకం



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులపై సంతకాలు చేస్తున్న భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల పక్షమే ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో గల రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఆయన 1500 సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులపై సంతకాలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం ప్రతినిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. రూరల్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్‌ఫండ్ దరఖాస్తులు రికార్డు స్థాయిలో వస్తున్నాయన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా, ప్రజలకు, కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందజేస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను స్వీకరించి, వెంటనే హైదరాబాద్‌లోని సచివాలయానికి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. చెక్కులు మంజూరు కాగానే లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.

హిమోఫిలియాపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని మారుతీనగర్‌లో ఉన్న స్నేహ సొసైటీలో శనివారం హిమోఫిలియాపై అవగాహన కల్పించారు. అలాగే నిజామాబాద్ హిమోఫిలియా సొసైటీతో కలిసి ఇంటాస్ ఫౌండేషన్ ద్వారా హిమోఫిలియా బాధితులకు ఫ్యాక్టర్ డిస్ట్రిబ్యూషన్, ల్యాబ్ సపోర్ట్, డాక్టర్ కన్సల్టేషన్‌పై శిక్షణా శిబిరం నిర్వహించారు. జీజీహెచ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ మనోజ్ సాయి హిమోఫిలియా లక్షణాల గురించి మాట్లాడారు. అత్యవసర సమయంలో ఫ్యాక్టర్‌ను ఇన్ఫ్యూజ్ చేసేటప్పుడు అనుసరించాల్సిన సెల్ఫ్ ఇన్ఫ్యూషన్ ప్రక్రియను ప్రదర్శించారు. ఇంటాస్ ఫౌండేషన్ ప్రతినిధులు సుజాత, శివ, కరుణాకర్, ప్రసన్న, చంద్రిక, ఆంజనేయులు, విజయానందరావు, ఇజాజ్, అంబరీష్ ఉన్నారు.

బోధన్ బల్దియా కార్యాలయం తనిఖీ

బోధన్‌టౌన్: బోధన్ (మున్సిపల్)బల్దియా కార్యాలయాన్ని శనివారం అదనపు కలెక్టర్ అంకిత్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో సందర్శించారు. ఈసందర్భంగా కులాయి బిల్ కోసం పట్టణ ప్రజలు కట్టిన రసీదులతో పాటు బల్దియా కార్యాలయంలోగల రెండవ ప్రతిని పరిశీలించారు. అనంతరం కులాయి బిల్లులు బుక్కుల పరిశీలనకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. 2017 నుంచి ఇప్పటి వరకు ఆన్‌లైన్ కాని బిల్లులు ఆన్‌లైన్ చేయాలని ఏవైన టెక్నికల్ సమస్యలు ఉంటే సీడీఎంఏ దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం పట్టణ శివారులోగల డంపింగ్ యార్డును అదనపు కలెక్టర్ అంకిత్ తనిఖీ చేశారు. పట్టణంలోని శక్కర్‌నగర్ చౌరస్తాతోపాటు ఇతర చోట్లలో తాగునీటి లీకేజీలు అరికట్టేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బల్దియా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

కబడ్డీ పోటీల్లో ప్రతిభ



సిరికొండ: ఇందల్‌వాయి మండలం నల్లవెల్లిలో ఇటీవల జరిగిన జోనల్ స్థాయి అండర్–17 కబడ్డీ పోటీల్లో సిరికొండ పీయంశ్రీ ఆదర్శ పాఠశాల/కళాశాలకు చెందిన విద్యార్థి శ్రావణ్‌రాజ్ ప్రతిభ చాటాడు. అతడు జిల్లా జోనల్ కబడ్డీ పోటీలకు ఎంపికై నట్లు ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి శనివారం తెలిపారు. విద్యార్థిని పాఠశాలలో పీడీ కిషన్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు మానసిక ఆరోగ్యం ఎంతో కీలకం



ఇందల్వాయి: విద్యార్థులకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో అవసరమని వక్త, డీఎంఈ స్వామి సులోచన అన్నారు. ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో శనివారం పిల్లల మానసిక ఆరోగ్యం అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వయసుతో వచ్చే మార్పులకు తగ్గట్టు వారితో స్నేహపూర్వకంగా ఉంటూ తగిన జాగ్రత్తలు, సూచనలు చేయాలన్నారు. హెచ్ఎం చంద్రశేఖర్, పాఠశాల చైర్మన్ శ్యామల, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

మానిక్‌భవన్ స్కూల్‌లో వైద్యశిబిరం



సుభాష్‌నగర్: నగరంలోని మానిక్‌భవన్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, శ్రీ నూతన వైశ్య ఉన్నత పాఠశాలలో శనివారం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెల్నెస్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా 300 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి ఉచితంగా రక్త పరీక్షలు, షుగర్ టెస్ట్, ఈసీజీ వంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. శిబిరంలో ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వా లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి సూచనల మేరకు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, జిల్లా ఇన్‌చార్జి రాజేష్ మంథెన, కోర్ కమిటీ సభ్యులు కొంకటి లక్ష్మణ్, రామంచ తిరుపతి, స్కూల్ ప్రెసిడెంట్ ఇంగు శివప్రసాద్, హెచ్ఎం కొటిక రమేష్, ప్రిన్సిపల్ శ్వేత, ఆస్పత్రి జీఎం హరికృష్ణ, వైద్యులు అపర్ణరెడ్డి, మమతారెడ్డి, ప్రణీత్, కళాశేఖర్, సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో చోరీ



ఆలయంలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో గల శివాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఏఎస్సై శంకర్ తెలిపిన వివరాలు ఇలా.. శివాలయం గర్భగుడి తాళాలను దుండగులు పగలగొట్టి శివుడి వెండి విగ్రహం ఎత్తుకెళ్లారు. అలాగే ఆలయంలో ఉన్న హుండీని పగులగొట్టి అందులోని నగదును ఎత్తుకెళ్లారు. మరుసటి రోజు ఉదయం ఆలయ పూజారి గుడికి వెళ్లగా, చోరీని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే వారు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆలయ పూజారి ప్రకాశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.